నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 19, ఫిబ్రవరి 2026
పేజీలు:4



# తొర్రూరు పట్టణంలో అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

- భారీ ర్యాలీతో విజయోత్సవ సంబరాలు
- ప్రజాపాలనే గెలిచింది
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఫిబ్రవరి 18:**

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లతో భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్వినీరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాపక్షమే గెలిచిందని పాలకుర్తి ప్రజలు తెలివైన వారిని మున్సిపల్ ఎన్నికల్లో దాన్ని నిరూపించారని సందర్భంగా వారు అన్నారు ర్యాలీ సందర్భంగా గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్, మిగతా 2లో..



# బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టింది నువ్వు కాదా?

- బీసీల ఆత్మగౌరవం కోసం పనిచేసే నాయకుడవు నువ్వు కావు కమర్షియల్ నాయకుడివి
- ఖబర్దార్ చీర్ల చందర్, బేషరతుగా ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలి
- నువ్వు చేసే బ్లాక్ మెయిల్ రాజకీయాలకు ఎవరు భయపడరు

**విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఫైర్**

2



# ఆర్యవైశ్యులం.. సాత్వికులం..



- బీసీలు తమకు వ్యతిరేకులు కారు
- వచ్చిన అవకాశానికి అందరూ సహకరించాలి
- వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవికి ఆర్య వైశ్యులు అండగా ఉంటారు
- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య శెట్టి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి 18:**

ఆర్యవైశ్యులం సాత్వికులమని తమకు ఎవరి పట్ల భేద భావాలు ఉండవని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య శెట్టి అన్నారు. బుధవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సామాజిక వర్గానికి లేక లేక వనపర్తి మునిసిపల్ చైర్మన్ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డిసిసి అధ్యక్షులు మిగతా 2లో..





# తొర్రూరులో అంబరాన్నంటిన సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

వైస్ చైర్మన్ లు వీరిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సంద ర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ సీపీఐ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా జై యశస్విని రెడ్డి, జై ఝాన్సీ రెడ్డి రెడ్డి అంటూ మార్మోగిన నినాదాలు పట్టణమంతా రాజకీయ ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. నియోజకవర్గం మా కుటుంబం ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఈ విజయోత్సవ కార్యక్రమం తొరూర్ పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.





# ఆర్యవైశ్యులం.. సాత్వికులం

(మొదటి పేజీ తరువాయి)

శివసేనారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. వనపర్తిలో బీసీ నేతకు చైర్మన్ అవకాశం రాకపోతే ఎమ్మెల్యేతో పాటు ఆర్యవైశ్య సామాజిక వర్గాన్ని కించపరచడం వారికి తగదన్నారు. ఎమ్మెల్యేలు జయరాములు, డాక్టర్ బాలకృష్ణయ్య లకు తమ సామాజిక వర్గం 90 శాతం ఓట్లు వేసి గెలిపించామని గుర్తు చేశారు.

మున్సిపల్ చైర్మన్ మాధవిని వేధించడం మాని అభివృద్ధికి సహకరించాలని కోరారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అక్కడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి విలువనిచ్చి పొట్టి శ్రీరాములు జిల్లాను ఏర్పాటు చేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో తమ సామాజిక వర్గానికి పదవులు వస్తే వ్యతిరేకించడం మాని సహకరించాలని కోరారు. <

ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకుంటూనే ధార్మిక కార్యక్రమాలు చేస్తూ ఇప్పుడిప్పుడే రాజకీయాల్లో ఎదుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కురుమూర్తి దేవస్థానం బోర్డు మెంబర్ బాదం వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం నేతలు మారం బాలీశ్వరయ్య, పూరి బాలరాజు, ఎల్, రమేష్, ఎస్ఎల్ఎన్ రమేష్, కలకొండ శ్రీనివాసులు, సంబు జయప్రకాష్ శెట్టి, లగిశెట్టి సాయి ప్రసాద్, నరహరి నరేష్, పాలాది సుమన్, దాచ లక్ష్మీనారాయణ, ప్రసాద్, అశోక్, కొండా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టింది నువ్వు కాదా?

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)- ఫిబ్రవరి 18:**

2014 మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ, ఎస్టీ ,ఎస్సీ, మైనార్టీల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టింది నువ్వు కాదా అని చీర చందర్ ను ఉద్దేశించి వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఏ పదవులు ఆశించకుండా .. పనిచేస్తే పనికి తగ్గ ప్రతిఫలం దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశించిన స్థాయిలో 2014 మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీ దక్కాల్సిన మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని.. చీర విజయ్ చందర్ చేసిన వక్ర బుద్ధితో చైర్మన్ పీఠం నీవల్ల చేజారిన విషయానికి కారణం నువ్వు కాదా అన్నారు.

ఎమ్మెల్యే మేఘా రెడ్డి నీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి నీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి నీ అనే నైతిక హక్కు లేదన్నారు. ఎంతసేపు కాంగ్రెస్ పార్టీనీ కుట్రలు చేసి, విచ్చిన్నం చేయాలి, గ్రూపు రాజకీయం చేయాలి అనే నెపంతోనే ఉంటావుగాని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారి కోసం నువ్వు చేసిన మేలేంటో తెలపాలన్నారు. ప్రచార హార్భాటాలు తప్ప, కాంగ్రెస్ పార్టీలో నువ్వు చేసింది ఏమి లేదని అన్నారు. ఖబర్దార్ చందర్, సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ బేషరతుగా ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సమాజమంతా ఏకమై ఉద్యమిస్తామన్నారు. అనంతరం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ... తల్లిపాలు తాగి తల్లి రుమ్మును గుద్దినట్లు ఉంది విజయ్ చందర్ తీరు అని ఆయన ఎద్దేవా చేశారు. నమ్మి పార్టీ టికెట్ ఇస్తే డబ్బుల కోసం టిడిపి పార్టీకి ఓటేసిన నీచమైన చరిత్ర నీది కాదా అన్నారు. ఆ ఒక్కడి వల్ల మున్సిపల్ చైర్మన్ పీఠం దూరమైందని గతాన్ని గుర్తు చేశారు. నీ అనుచరుడైన ఏ వన్ కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్ గత హాయంలో బిల్లులు రాకపోతే.. బీసీ బిడ్డ అన్యాయం జరుగుతుందని పెండింగ్ ఉన్న బిల్లులను ఇప్పించింది ఎమ్మెల్యే మేఘా రెడ్డి కదా అన్నారు. విజయ్ చందర్ కి ఎప్పుడైనా మున్సిపల్ చైర్మన్ పీఠం ఎమ్మెల్యే మేఘా రెడ్డి గానీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి గానీ ఇస్తా అన్న మాటను దేవుడు పై ప్రమాణం చేసి నిరూపిస్తే రాజీనామాలకు వెనకడబమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మహేష్ ,మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, చీర జనార్ధన్, సత్యం సాగర్, కౌన్సిలర్లు మహేశ్వరి, విజయలక్ష్మి, పరశురాం, శరవంద, మాజీ సింగిల్ విండో సభ్యులు సహదేవ్ యాదవ్ , మైనార్టీ నాయకులు రఫీ, సత్య శిలా రెడ్డి, కిచ్చారెడ్డి , కదిరే రాములు, నందిపేట తిరుపతయ్య, పలువురు ఉన్నారు.

# 'పది'లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

- జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్ సూచన





పెద్దవంగర, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 18:

పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని రాజేశ్వర్ అన్నారు. పెద్దవంగర మండలంలోని పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్, చిట్యాల జెడ్పీ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలను ఆయన జిల్లా సైన్స్ అధికారి అప్పారావుతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించిన డీఈవో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను తెలుసుకున్నా రు. అనంతరం మాట్లాడుతూ.. గత సంవత్సరం కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శిక్షణా ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. గణితం, విజ్ఞానశాస్త్రం విషయాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉత్తమ ఫలితాల కోసం తరచుగా స్లిప్ పరీక్షలు, నమూనా పరీక్షలు నిర్వహించి వాటిపై పునశ్చరణ చేయిస్తే విద్యార్థుల్లో తుది పరీక్షల భయం తగ్గుతుందని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులను మేల్కొల్పే పద్ధతులు పాటించడంతో పాటు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి వెనుకబాటు అంశాలపై చర్చించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. పరీక్షల సమయ మని, విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి తగినంత నిద్ర, పోషకాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. వార్షిక పరీక్షలు పూర్తయ్యే వరకు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో మూడవ తరగతి విద్యార్థుల అభ్యాస స్థాయిని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. మండలం లోని పాఠశాలల సమగ్ర పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, లీలా శోభారాణి, శేషవల్లి, రాజలింగం, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, సీఆర్పీ వేముల సంతోష్ పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు తగవు

- బిజెపి కల్వకుర్తి ఇన్‌చార్జి యెన్నం శేఖర్ రెడ్డి

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 18:

టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పై వ్యక్తిగత విమర్శలు తగవని బిజెపి కల్వకుర్తి అసెంబ్లీ ఇన్ చార్జి యెన్నం శేఖర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యక్తి పేరు పెట్టి రాజకీయ విమర్శలు చేయడం దారుణం అన్నారు. కుల రాజకీయాలు చేసిన వారు రాజకీయాలలో రాణించలేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా విమర్శలకు పుల్ స్టాప్ పెట్టాలని టిఆర్ఎస్ బిజెపి నాయకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్న అని ఆయన తెలిపారు. ప్రాంత అభివృద్ధికి ఇరు పార్టీల నాయకులు సహాయ సహకారాలు అందించుకోవడం సహజమన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి ,గంగాధర్ ,శేఖర్ రెడ్డి ,మోహన్ రెడ్డి, బాలస్వామి, కృష్ణ గౌడ్, నరేష్ చారి ,సురేందర్, శ్రీశైలం, కాళిదాసాచారి, పరమేష్ తదితరులు ఉన్నారు.





## మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణలకు

# స్నేహితుల బృందం సన్మానం

సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 18:

సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా విజయం సాధించిన మునిపల్లి అంజమ్మ, సత్య నారాయణలను స్నేహితుల బృందం మరియు మండలం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం సదాశివపేటలోని మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణలను శాలువాతో పూల మాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ పాటిల్, వెంకట్‌రావు పాటిల్, జైపాల్, శంకర్ పాటిల్, శ్రీశైలం, జగదీష్ వర్, శివనందం, శంకర్, నర్సిములు, రామన్న అంజన్న పాల్గొన్నారు







## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన నాయకులకు పులిమామిడి మమత రాజు ఘన సన్మానం

సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 18:

సదాశివపేట పట్టణానికి చెందిన సాధారణ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేసినటువంటి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ చెర్యాల అంజన్న, టీజీసీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్, మండల అధ్య క్షులు చాట్ల సిద్దన్న, రేజింతల్ సర్పంచ్ ఆశి రెడ్డి, ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నిఖిత బింబా ధర్ చారిలను మనస్ఫూర్తిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు 12 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా గెలుపొందిన పులిమామిడి మమత కలిసి, కాంగ్రెస్ పార్టీ సదాశివపేట పట్టణంలో 16 సీట్లు గెలుపొందడానికి కృషి చేసినటువంటి పెద్దలను 12 వ వార్డు ప్రజలందరి సమక్షంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఈ విధంగానే ప్రణాళికలు రచించి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరం కూడా కష్టపడితే కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కిరణ్ శ్రీనివాస్ సస్పెండ్

సంగారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్/వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)- ఫిబ్రవరి 18:

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అనంత సార్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాస్ కిరణ్ పార్టీ నాయకుడు బాస్ శ్రీనివాస్ లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు విఠల్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ అనంతసాగర్ గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులపై బూతు మాటలు, పరుష పదజాలంతో మాట్లాడుతూ ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడికి అనంత సాగర్ బి ఆర్ ఎస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో పార్టీ సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆదేశించడంతో కిరణ్ శ్రీనివాస్‌లను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.